
నీలగిరి చెట్లు నరికిన ఇద్దరిపై కేసు
ఛార్జింగ్ చైన్‌మెషిన్ స్వాధీనం
40 క్వింటాళ్ల
రేషన్ బియ్యం పట్టివేత
7లో

హృదయ విషాదం



- ఉమ్మడి జిల్లాలో నెల రోజుల్లోనే పదుల సంఖ్యలో గుండెపోటుతో మృతి
- కూర్చున్నచోటే కుప్పకూలుతున్న పరిస్థితి.. 50 ఏళ్ల లోపువారే అధికం
- అకాల మరణాలతో దయనీయంగా కుటుంబాలు
- వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, ఆహారపు అలవాట్లే కారణం

ఒకప్పుడు 60 ఏళ్లు పైబడినవారికే అరుదుగా సంభవించే గుండెపోటు ఈరోజుల్లో సర్వసాధారణమైంది. వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటుతో ప్రాణాలను కోల్పోతున్న పరిస్థితి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆందోళన కలిగిస్తోంది. 30 ఏళ్ల నుంచి 50 సంవత్సరాల వయసు లోపు వారే అధికంగా గుండెపోటుకు గురవుతున్నట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో గడిచిన నెలరోజుల వ్యవధిలోనే 20 మందికి పైగా గుండెపోటుతో మృతిచెందడం 'ఆంధ్రజ్యోతి' దృష్టికి వచ్చింది. ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉన్నా అతిశయోక్తి లేదు.



సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలం మావినెల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వర్(38) టిఫిన్ సెంటర్లో పనిచేస్తుంటాడు. ఈ నెల 2వ తేదీన నారాయణఖేడ్‌లోని హోటల్‌లో చట్నీ చేస్తుండగానే గుండెపోటుతో కుప్పకూలి కిందపడిపోయాడు. ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందాడు. అంతకుముందు ఆయనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు. ఎలాంటి దురలవాట్లు లేవని కుటుంబ సభ్యులు చెప్పారు.



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌కు చెందిన యాదగిరి(38) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. జనవరి 17న ఖాజాపూర్‌లోనే గుండెపోటుకు గురై మరణించారు. ఆయనకు ధూమపానం, మద్యపానం అలవాట్లు అసలేలేవు. అకస్మాత్తుగా కుప్పకూలి చనిపోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.



సిద్దిపేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఉద్యోగి సుంకరి రమేశ్ విధులు నిర్వహిస్తూనే జనవరి 28న ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే గుండెపోటుతో చనిపోయాడని వైద్యులు ధ్రువీకరించారు. ఎలాంటి దురలవాట్లు లేని 37 సంవత్సరాల రమేశ్ పూర్తి ఆరోగ్యవంతుడు. కానీ గుండెపోటు కబళించడంతో భార్య, ఇద్దరు చిన్నపిల్లల పరిస్థితి దయనీయంగా మారింది.

7లో



వృక్ష విలాపం

- రోడ్డు విస్తరణలో కనుమరుగవుతున్న మహావృక్షాలు
- దశాబ్దాల నాటి 140 భారీ చెట్ల తొలగింపు
- 'రీలొకేషన్' చేయాలని పర్యావరణ ప్రేమికుల డిమాండ్

జోగిపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆ రోడ్డు వెంట వెళ్తుంటే మండు వేసవిలోనూ చల్లని గాలులు పలకరిస్తాయి. భానుడి ప్రతాపం తెలియకుండా మహావృక్షాలు గొడుగు పడతాయి. హైవేపై వెళ్లే వారు తప్పకుండా ఆగి సేదతీరుతారు... కొద్దిరోజుల్లోనే ఇదంతా గతంగా మారనుంది. రోడ్డు వెడల్పు కోసం దశాబ్దాల క్రితం నాటిన వృక్షాలు కోతకు గురవుతున్నాయి. జోగిపేట నుంచి అన్నాసాగర్ వరకు 1.8 కిలోమీటర్ల రహదారికి ఇరువైపులా వందేళ్ల క్రితం మర్రి, రావి, వేప మొక్కలను నాటారు. అవి నేడు మహావృక్షాలుగా విస్తరించాయి. కాగా, ఇటీవల అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. ఇందు కోసం ఇరువైపులా 170 మహావృక్షాలు తొలగించాలని గుర్తించారు. సంగుపేట నుంచి అందోలు వరకు చేపట్టనున్న తొలిదశ విస్తరణలో 70 చెట్లను తొలగిస్తున్నారు. రెండో దశలో జోగిపేట సత్యసాయి కాలనీ నుంచి అన్నాసాగర్ 68 వృక్షాలను తొలగించనున్నారు. దశాబ్దాల నుంచి నీడ నిస్తున్న వృక్షాలు ఆనవాళ్లు లేకుండా పోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల కోసం చెట్ల తొలగింపు తప్పనిసరి అయినప్పటికీ.. పూర్తిగా కొట్టేయకుండా 'రీలొకేషన్' చేసే అవకాశాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను నాటి దశాబ్దాలకు సంరక్షించేందుకు అయ్యే వ్యయప్రయాసలను పరిగణలోకి తీసుకుంటే దశాబ్దాల నాటి ఈ వృక్షాలను మరోచోటకు తరలిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.





రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలను నరికేస్తున్న కూలీలు

సీలింగ్ భూములకు మంగళం

- అధికారుల సహకారం.. రికార్డుల్లో మాయం..
- రూ. కోట్లు విలువైన 63 ఎకరాలు ఎక్కడ
- ప్లాట్లుగా విభజించి.. వెంచర్లు వేసి విక్రయం
- పక్క సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు



ఐడీఏబొల్లారం ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అవి సీలింగ్ భూములు.. భూస్వాముల వద్ద నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. రికార్డుల ప్రకారం ఆ భూములు ప్రభుత్వానివే. కానీ, అందుకు సంబంధించిన రికార్డులు లేవు. అంతేకాకుండా ఆ భూములు బహిరంగ మార్కెట్‌లో పెట్టి హాట్ కేకుల్లా అమ్మేస్తున్నారు. రూ. కోట్లు పలికే భూములను అధికారులతో కుమ్మక్కై సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం వెనుక నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి సోదరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొలాలరం పురపాలక సంఘం పరిధిలో ఐదుగురు భూస్వాముల పేరిట 589.19 ఎకరాల భూమి ఉంది. సీలింగ్ యాక్ట్ ప్రకారం.. ఎక్కువ భూమి ఉన్న ఒకరి నుంచి 51.35 ఎకరాలు, మరొకరి నుంచి 11.16 ఎకరాల చొప్పున ప్రభుత్వం తీసుకుంది. ఇందుకు సంబంధించి దస్త్రాలు తహసీల్దార్ కార్యాలయంలో ఉండాలి. ఇక్కడే కొందరు అధికారులతో కలిసి చక్రం తిప్పారు. సీలింగ్ భూములు ప్రభుత్వం తీసుకున్నట్లు ఉన్న దస్త్రాలు రికార్డుల్లో మాయం చేశారు. పాత పహణీలూ చింపివేశారు. సీలింగ్ భూములు సేకరించిన సమయంలో ప్రత్యేకంగా ఓ పుస్తకాన్ని నిర్వహించారు. దానిలోనూ సదరు 51.35 ఎకరాలు, 11.16 ఎకరాల వివరాలు లేకుడా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందుకు అధికారులు సంపూర్ణంగా సహకరించారు.

63 ఎకరాలు ఏమైనట్లు..

ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడ ఏర్పాటైన సమయంలో 589.19 ఎకరాల్లో కొంత భూమిని పరిశ్రమల ఏర్పాటుకు అమ్మేశారు. ఇందుకోసం ఆయా భూముల్లో ఉన్న కుంటలను పూర్తిగా మూసేశారు. ఆ తర్వాత సీలింగ్ కింద తీసుకున్న భూములపై కన్నేసి రియల్ వ్యాపారులతో కలిసి ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారు. ఓ ప్రజాప్రతినిధి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఓ వెంచర్ వేశారు. ఇందుకు పురపాలక శాఖ అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో పనులు నిలిపి వేశారు. మొత్తంగా సీలింగ్ కింద భూస్వాముల దగ్గర నుంచి తీసుకున్న మొత్తం 63 ఎకరాల భూమి మాత్రం కొందరి చేతుల్లోకి.. అక్కడి నుంచి స్థలాలుగా మారి పలువురి చేతుల్లోకి మారుతోంది. ఇక్కడ ఎకరం రూ. 20 కోట్లు పలుకుతుండగా.. భూములు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

అధికారుల సహకారం..

సీలింగ్ భూముల రికార్డులు లేకుండా చేయడంలో సహకరించిన అధికారులు సదరు భూముల్లో ఇతర సర్వే నంబర్లు వేసి, రిజిస్ట్రేషన్లు చేయించినా అప్పట్లో పని చేసిన తహసీల్దార్, కొద్దిరోజులు జిల్లాలో పని చేసి వెళ్లిన కలెక్టర్ సహకరించారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల కాలంలో వచ్చిన ఓ తహసీల్దార్ రోజువారి రికార్డుల్లో సీలింగ్ కింద తీసుకున్న భూముల వివరాలు, వ్యక్తుల పేర్లు రాసి చేతులు దులుపుకున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి సీలింగ్ యాక్ట్ ప్రకారం భూస్వాములనుంచి తీసుకున్న భూములు ఎక్కడున్నాయి. వాటి రికార్డులు ఏవీ అన్న అంశాన్ని నిగ్గుతేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

వివరాలు సేకరిస్తున్నాం
-భిక్షపతి, తహసీల్దార్, జిన్నారం

సీలింగ్ భూములకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నాం. రికార్డులన్నీ చూస్తున్నాం. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాత సీలింగ్ భూముల లెక్క తేలుస్తాం.

అనుమతులు రద్దు చేస్తున్నాం
- పవన్, టీపీవో, ఐడీఏ బొల్లారం

సీలింగ్ భూముల్లో అనుమతులు ఇస్తే రద్దు చేస్తాం. పక్కనే ఉన్న సర్వే నంబర్లు వేసుకుని, రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. సమాచారం లేకపోవడంతో అనుమతులు ఇచ్చి ఉండవచ్చు. ఆన్‌లైన్‌లో పరిశీలించి, అనుమతులు రద్దు చేస్తాం.

కోల్‌కతా మ్యాచ్ మరుపురానిది

- సత్యసాయి సేవలు విశ్వవ్యాప్తం కావాలి
- మానవత్వమే సాయితత్వం
- మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్

7లో



ఆపరేషన్ అయిన చిన్నారితో వీవీఎస్ లక్ష్మణ్



7లో

హైడ్రా కమిషనర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అడ్వకేట్ ముఖీం, ప్రజలు

సమగ్ర విచారణ చేయిస్తాం

- పేద, మధ్య తరగతి ఆస్తుల పరిరక్షణకు కృషి : హైడ్రా కమిషనర్ రంగనాథ్
- ఐలాపూర్‌లోని వివాదాస్పద రాజగోపాల్‌నగర్ భూముల పరిశీలన
- కేసు హైకోర్టులో విచారణలో ఉండగా ఎలా వస్తారని కమిషనర్‌ను నిలదీసిన అడ్వకేట్

లక్ష్యం నెరవేరేనా?

- బల్దియాకు సవాల్‌గా పన్ను వసూళ్లు
- బకాయిలు పేరుకుపోకుండా అధికారుల చర్యలు

మెదక్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏటా ప్రజల నుంచి పన్నులు సక్రమంగా వసూలు చేయడం మున్సిపాలిటీలకు సవాలుగా మారుతున్నాయి. ఆర్థిక సంవత్సరం చివర్లో లక్ష్యాన్ని చేరుకోలేక, ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి నెలన్నరనే ఉండడంతో మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వసూళ్ల కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వంద శాతం లక్ష్యం సాధించడం కోసం వార్డులవారీగా అధికారుల బృందాలను నియమించారు. వారు యజమానుల ఇళ్ల వద్దకే వెళ్లి పన్ను వసూలు చేసి రశీదులు అందజేస్తున్నారు. మొండి బకాయిదారులకు ముందుగానే డిమాండ్ నోటీసులు ఇస్తున్నారు. పన్నుల వసూలుకు చర్యలు చేపడుతున్నామని మెదక్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

ఇప్పటివరకు 50 శాతం మాత్రమే..

జిల్లాలోని మున్సిపాలిటీల్లో పన్ను వసూలు ఇప్పటికీ 50 శాతం అధిగమించలేదు. బల్దియాలకు ఆదాయాన్ని సమకూర్చే ప్రధానమార్గాలైన పన్ను వసూళ్లపై అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలున్నాయి. ఇందులో మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట పట్టణాలున్నాయి. ప్రధానంగా పన్నుల వసూళ్ల ద్వారా వస్తున్న ఆదాయంతోనే వీటి నిర్వహణ కొనసాగుతోంది. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. మెదక్ పట్టణంలో 12,114 వాణిజ్య సముదాయాలు, నివాస గృహాలు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5.46 కోట్లు పన్ను రూపంలో వసూలు చేయాలని అధికారులు లక్ష్యం నిర్దేశించుకోగా రెండ్రోజుల క్రితం వరకు రూ.2.73 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇంకా రూ.2.73 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. తూప్రాన్ మున్సిపాలిటీలో 6,576 వాణిజ్య సముదాయాలు, గృహాల నుంచి రూ.2.93 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.1.43 కోట్లు (48.81 శాతం) వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంకా రూ. 1.50 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. రామాయంపేట మున్సిపాలిటీలో 5,522 భవనాల నుంచి రూ. 1.58 48.81 శాతం వసూలు చేయాల్సి ఉండగా రూ.63 లక్షలు (39. 87 శాతం) వసూలు చేశారు. ఇంకా రూ.95 లక్షల మేర పన్నులు వసూలు చేయాల్సి ఉంది.



మెదక్‌లో పన్ను చెల్లించివారికి రసీదు ఇస్తున్న బల్దియా సిబ్బంది

మెనూ పకడ్బందీగా అమలు చేయాలి

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని హాస్టళ్లలో భోజన నాణ్యత మెరుగైందని, నూతన మెనూను పకడ్బందీగా అమలు చేయాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ నర్సాపూర్‌లోని అల్లూరి సీతరామరాజు గిరిజన గురుకులంలో బస చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్‌రూం, భోజనం తయారు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రస్తుతం 105 హాస్టళ్లలో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. ఆయన వెంట ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మూడోరోజూ ఆందోళనలు

- ప్యారానగర్‌లో డంపుయార్డ్ నిర్మాణంపై ప్రజాగ్రహం
- నల్లవల్లిలో విద్యార్థులు, తల్లిదండ్రుల రాస్తారోకో
- పోలీసుల పహారాలోనే గుమ్మడిదల మండలం

గుమ్మడిదల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామ శివారులో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన డంపుయార్డు నిర్మాణంపై మండలంలో మూడోరోజూ నిరసనలు కొనసాగాయి. అన్ని పార్టీల నాయకులు ప్రజలు ముక్తకంఠంగా మాకు ఈ డంపుయార్డ్‌వద్దంటూ గళమెత్తారు. రెండు రోజులుగా ప్రజల ఆందోళనలు.. పోలీసుల అరెస్టులతో ఉద్రిక్తంగా మారిన మండలంలో భారీగా పోలీసులు మోహరించారు. డంపుయార్డు ఏర్పాటుతో తమ గ్రామానికి తీవ్ర నష్టం కలుగుతుందని గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. వారికి మహిళలు, రైతులు, యువత, మద్దతు తెలిపారు. డంపుయార్డ్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని కాపాడండి భూములను కలుషితం చేయొద్దు అంటూ నినాదాలు చేశారు. డంపుయార్డు వల్ల భూగర్భ జలాలు, పంట భూములు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచరించారు. డంపుయార్డు నిర్మాణాన్ని రద్దు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. నిరసనలు తీవ్ర రూపం దాల్చకుండా ఉండేందుకు పోలీసులు భారీగా మోహరించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండలవ్యాప్తంగా నిఘా పెట్టారు.



పంచాయతీ పరిధిలోని ప్యారానగర్‌లో డంపుయార్డు ఏర్పాటును విరమించుకోవాలని నల్లవల్లి గ్రామంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ కమాండెంట్‌కు వినతిపత్రం అందజేసేందుకు వెళ్తున్న రైతులు

ఎయిర్‌ఫోర్స్ అకాడమీ కమాండెంట్‌కు రైతుల వినతి

ప్యారానగర్‌లో జీహెచ్ఎంసీ డంపుయార్డు ఏర్పాటును అడ్డుకోవాలని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో కమాండెంట్‌కు గుమ్మడిదల రైతులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానందరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని కమాండెంట్‌కు అందించాలని డీఆర్‌డీవో అధికారికి అందజేశారు. జీహెచ్ఎంసీ చెత్తను ఇక్కడ డంపు చేస్తే ఎయిర్ ఫోర్స్ ఫ్లైజోన్‌లో పక్షుల సంచారం ఎక్కువై విమానాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, పెంటయ్య, కరుణాకర్, మల్లారెడ్డి, బాబ్జి, సత్యనారాయణ, ఉదయ సాగర్ పాల్గొన్నారు.

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

గజ్వేల్ ప్రజ్ఞాపూర్, వర్గల్‌లో పది పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ

వర్గల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరంలో ఖాళీ ఏర్పడిన సీట్ల భర్తీకి శనివారం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 9వ తరగతి ప్రవేశ పరీక్షకుగానూ 989 మంది విద్యార్థులు, ఇంటర్ ప్రవేశ పరీక్షకుగానూ 1,621 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్, వర్గల్‌లో 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద ఒక సూపరింటెండెంట్, ఒక సెంట్రల్ లెవల్ అబ్జర్వర్ ఉంటారన్నారు. 24 మంది విద్యార్థులకు ఒక గది, ఒక ఇన్విజిలేటర్‌ను ఉంటారని తెలిపారు. 9వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ఉదయం 11.15 గంటల నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు, ఇంటర్ ప్రవేశ పరీక్ష ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నవోదయ ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అడ్మిట్ కార్డు, రైటింగ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా సీఆర్‌పీసీ 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

కార్పొరేట్లు, రియల్టర్ల ఉచ్చులో పడొద్దు

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి



సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు కార్పొరేట్లు, రియల్టర్ల ఉచ్చులో పడి మోసపోయి ఓట్లు వేయొద్దని ఉమ్మడి మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డిలోని ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయ మాట్లాడారు. డబ్బు, అహంకారంతో 10 వేల ఓట్లను కొనేసి చట్టసభల్లోకి రావాలన్న దురుద్దేశంతో వారు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. 30 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా సేవలందించానని, ఆరేళ్ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేశానని, ఉపాధ్యాయులు, పాఠశాలల్లో తనకు అవగాహన ఉందన్నారు. ఆరేళ్ల ఎమ్మెల్సీగా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపానని తెలిపారు. మరోసారి ఆదరిస్తే ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని పేర్కొన్నారు. అంతకుముందు తారా కళాశాల మైదానంలో ఉపాధ్యాయ ఓటర్లతో ఆయన వాకింగ్ చేశారు. సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సాబేర్‌అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రాథోడ్ పాల్గొన్నారు.

వాగు నుంచి నీటి తరలింపునకు ప్రయత్నాలు

● అర్ధరాత్రి పైపుల కోసం తవ్వకాలు



పైపులైన్ వేసేందుకు తవ్విన దృశ్యం

తూప్రాన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి) : హల్దీవాగు నుంచి అక్రమంగా నీటిని తరలించేందుకు అర్ధరాత్రి సమయంలో ఏకంగా రోడ్డునే తవ్వి పైపులైన్లు వేసిన సంఘటన తూప్రాన్ మండల పరిధిలో చోటుచేసుకున్నది. తూప్రాన్ మండలం యావపూర్ శివారులో హైదరాబాద్‌కు చెందిన ఓ నాయకుడు సీలింగ్, పట్టా భూములను కొనుగోలు చేశాడు. ఆ భూములకు నీటిని తరలించేందుకు కొందరి రైతులతో జతకట్టాడు. కిష్టాపూర్ శివారులోని హల్దీవాగు నుంచి పైపులైన్లు వేసి నీటిని తరలించే ప్రయత్నాలు చేపట్టారు. గతంలో రైతులు అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేయడంతో నిలిపేశారు. యాసంగి పంటలు ఎండిపోతున్నాయని రైతుల వినతి మేరకు హల్దీ వాగులోకి నీరు విడుదల చేయడంతో మళ్లీ పైప్‌లైన్ వేసే పనులు ప్రారంభమయ్యాయి. గురువారం అర్ధరాత్రి రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్డును తవ్వేసి పైపులైన్లు వేశారు. అక్రమ నీటిని తరలింపును అడ్డుకోకుంటే ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరించారు.

సిద్దిపేట డాక్టర్‌కు వైద్య శిరోమణి అవార్డు

● అందజేసిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



భాస్కర్‌కు అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

సిద్దిపేట, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట పట్టణంలోని లోహిత్ సాయి ఆసుపత్రి ఛైర్మన్, వైద్యుడు భాస్కర్‌కు వైద్య శిరోమణి అవార్డు లభించింది. హైదరాబాద్ త్యాగరాయ గానసభలో తేజస్విని కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అవార్డు ప్రదానం చేశారు.

200 కిలోల గంజాయి స్వాధీనం


● నిందితుడికి రిమాండ్

మదీన, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా నిందితుడిని సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.50 లక్షల విలువ చేసే సుమారు 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా, నగిలిగిద్ద మండలం, మేఘ్యానాయక్ తండాకు చెందిన జాదవ్ వసురామ్ కుమారుడు జాదవ్ శివరాం(34) డ్రైవర్‌గా పనిచేస్తూ గంజాయి వ్యాపారం కూడా చేస్తుంటాడు. ఏపీలోని సీలేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఒడిశాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలించి ఎక్కువ ధరకు అమ్ముతుంటాడు. మూడు రోజుల క్రితం కారులో ఒడిశా వెళ్లి సుభాష్ అనే వ్యక్తిని సంప్రదించాడు. అతడి వద్ద కిలో గంజాయి రూ.4 వేల చొప్పున 200 కిలోలు కొనుగోలు చేసి శంషాబాద్‌కు తీసుకొచ్చాడు. ఈనెల 5వ తేదీన తన వ్యాపార భాగస్వామి అయిన బానావత్ జైపాల్‌తో చర్చించాడు. అతడు ఎల్బీనగర్‌కు రమ్మని చెప్పగా.. కారులో గంజాయి తీసుకుని వెళ్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ వద్ద అతడిని అదుపులోకి తీసుకుని గంజాయి, కారు స్వాధీనం చేసుకున్నారు. విచారించగా.. 2015 నుంచి గంజాయి సరఫరా చేస్తున్నట్లు జాదవ్ శివరాం అంగీకరించాడు. స్వాధీనం చేసుకున్న గంజాయి, కారు, రెండుసెల్‌ఫోన్ల విలువ సుమారు రూ. 50లక్షలు ఉంటుందని డీసీపీ తెలిపారు. జాదవ్‌ను రిమాండ్‌కు తరలించారు. సుభాష్, బానావత్ జైపాల్ పరారీలో ఉన్నారని వివరించారు. విలేకరుల సమావేశంలో సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ టి.స్వామి, చాంద్రాయణగుట్ట ఏసీపీ కె.మనోజ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదబాబు, చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ కె.గురునాథ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

కొండపాక, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతిచెందిన సంఘటన కొండపాక మండలం దుద్దెడ శివారులో సేలంపు వద్ద శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన దొండకాయల కనకయ్య (50) మృతదేహం చెట్ల పొదలలో పడి ఉంది. ప్రస్తుతం ఆయన సిద్దిపేట హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన మెడ చుట్టూ కమిలిన గాయం ఉంది. దీన్నిబట్టి ఎవరో చంపి తీసుకువచ్చి ఇక్కడ పడేసినట్టు భావిస్తున్నారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి	తాళ్లూరి 70 - ఇసిఐఎల్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	వైజయంతి 70 - నాచారం
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	SVC శివశక్తి 70 - కాప్రా
శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్	శ్రీదేవి 70 - చిలకలగూడ
తారకరామ - కాచిగూడ	జగదాంబ 70 - ఘట్‌కేసర్
సంపూర్ణ 70 - వనస్థలిపురం	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ - బాలానగర్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి	రామకృష్ణ 70 - అబిడ్స్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 70ఎంఎం - కాటెదాన్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సంతోష్ - ఇబ్రహీంపట్నం
శ్రీరాములు 70 - మూసాపేట్	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
SVC ఈశ్వర్ - అత్తాపూర్	ASIAN ముకుంద్ 70 - మేడ్చల్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
సాయిరంగ - మియాపూర్	వెంకటసాయి 70 - కీసర
సూపర్ 70 - బాలాపూర్	శ్రీకృష్ణ 70 - అలియాబాద్
SVC సంగీత - ఆర్.సి.పురం	రాఘవేంద్ర 70 - బీబీనగర్
SVC యాదగిరి - సంతోష్‌నగర్	శెట్టి సినిమాస్ - నారపల్లి
శ్రీరమణ 70 - అంబర్‌పేట్	వెంకటేశ్వర - గుమ్మడిదల

హిందీ వర్షన్
మెట్రో 70ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
శాంతి 70 - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.45,6.30,9.45 | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 4వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



(టికెట్ ధర:- 100/-, 50/-)
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,6.00

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.15

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20am	సినిమాస్ - బాలానగర్ 4.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.20pm	సినిమాస్ - చందానగర్ 1.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm	PVR ఎస్ 2 సినిమాస్ - వరంగల్ 4.40pm
INOX జిఎస్ఎమ్ - మలీనగూడ 12.50pm	PVR వేణు మాల్ - నిజామాబాద్ 7.55pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am	PVR సినిమాస్ - ఆర్మూర్ 7.40pm
INOX ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm	మీరజ్ సినిమాస్ - రాయచూర్ 4.50pm

KPS ఆదిత్య 70 - ఖమ్మం | వెంకటేశ్వర 70 - కరీంనగర్ | ప్రియా 35 - కామారెడ్డి
SRI LAKSHMI PICTURES 9885291789 / 9701690444

క్రైం కార్నర్

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

- ఇద్దరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- మృతులు, క్షతగాత్రులు రామగుండం వాసులు



లారీని ఢీకొని నుజ్జునుజ్జయిన కారు

గజ్వేల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన సంఘటన సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై శుక్రవారం వేకువజామున చోటుచేసుకున్నది. సీఐ సైదా తెలిపిన వివరాలు ప్రకారం.. పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలోని న్యూపోరట్‌పల్లి గ్రామానికి చెందిన మెరుగు లింగయ్య(52), తన తమ్ముడు మెరుగు మహేష్(43), మేనఅల్లుడు మురికి బినేష్(29) ముగ్గురు కలిసి అదే గ్రామానికి చెందిన తిరుపతి కారులో ఆయన డ్రైవర్ కుందేళ్ల ప్రణయ్‌సాగర్‌తో కలిసి హైదరాబాద్‌కు సొంత పని నిమిత్తం శుక్రవారం వేకువజామున ఒంటిగంటకు బయలుదేరి వస్తున్నారు. ఈ క్రమంలో ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై పక్కన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ముష్కి బినేష్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన వారిని గజ్వేల్ 108 సహాయంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లింగయ్య మృతిచెందగా, మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ ప్రణయ్‌సాగర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అజాగ్రత్తగా ఎటువంటి సిగ్నల్స్ లేకుండా రోడ్డుపై వాహనాన్ని నిలిపిన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మెరుగు లింగయ్య కుమారుడు మెరుగు అభిషేక్ గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా తెలిపారు. మృతదేహాలకు శవపరీక్షలు నిర్వహించి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

తూప్రాన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా 40 క్వింటాళ్ల రేషన్ బియ్యంను తరలిస్తుండగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన శుక్రవారం తూప్రాన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం నుంచి మెదక్ జిల్లా రామాయంపేటకు రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ పరంజ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది అప్రమత్తమయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున తూప్రాన్ పట్టణ శివారులోని అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద 40 క్వింటాల రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. సూరారంకు చెందిన లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు.

నీలగిరి చెట్లు నరికిన ఇద్దరిపై కేసు

- ఛార్జింగ్ చైన్ మెషిన్ స్వాధీనం

శివ్వంపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : అల్లీపూర్ బీట్ భీమ్లా తండాలో నీలగిరి చెట్లను నరికివేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తూప్రాన్ ఎఫ్ఆర్‌వో అంబర్‌సింగ్ తెలిపారు. శుక్రవారం భీమ్లాతండాలో పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేసి ఛార్జింగ్ చైన్ మెషిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్లాంటేషన్‌లో చెట్లను నరికిన కేతావత్ ప్రవీణ్, మాన్‌సింగ్‌లపై కేసు నమోదు చేశారు. అటవీ భూముల్లో చెట్లు నరికివేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎఫ్ఆర్‌వో అంబర్‌సింగ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కిరణ్, బీట్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హృదయ విషాదం



ఉమ్మడి జిల్లాలో నెల రోజుల్లోనే పదుల సంఖ్యలో గుండెపోటుతో మృతి

- కూర్చున్నచోట కుప్పకూలుతున్న పరిస్థితి
- మృతుల్లో 50 ఏళ్ల లోపువారే అధికం
- అకాల మరణాలతో దయనీయంగా కుటుంబాలు
- వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, ఆహారపు అలవాట్లే కారణం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, ఫిబ్రవరి 7 : గుండెపోటుతో హఠాన్మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నవయసులోనే హార్ట్‌ఎటాక్‌తో మరణిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నెలరోజుల్లో పదుల సంఖ్యలో గుండెపోటుకు గురై మృతిచెందారు. పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ ఆహారపు అలవాట్లు మారిపోయాయి. జంక్‌ఫుడ్లు, ఫాస్ట్‌ఫుడ్, మసాలాలు, బిర్యానీలు ఎక్కువగా తినడం సమస్యలకు కారణమవుతోంది. దీంతో పాటు ఒత్తిడి, మానసిక ఆందోళన, బీపీ, డయాబెటీస్ వంటివి తోడై గుండె పనితనం మందగించి కుప్పకూలుతున్నారు.

పెరుగుతున్న ఈసీజీ టెస్టులు

గుండె పనితీరును అంచనా వేయడానికి ప్రాథమికంగా చేపట్టే వైద్యపరీక్ష ఈసీజీ. సిద్దిపేటలోని ఓ ల్యాబ్‌లో గతంలో రోజుకు ఒకటికి మించి ఈసీజీ పరీక్షలకు వచ్చేవారు కాదు. కానీ ఇటీవల కాలంలో రోజుకు 10 నుంచి 20 మంది ఈసీజీ టెస్టులు చేయిస్తున్నారు. అదేవిధంగా టుడిఈకో, ట్రేడ్ మిల్ టెస్టుల కోసమూ వెళుతున్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లా కేంద్రాలతోపాటు పటాన్‌చెరు, రామచంద్రాపురం, నర్సాపూర్, గజ్వేల్, సదాశివపేట, జహీరాబాద్ పట్టణాల్లోని ల్యాబ్‌లలోనూ ఈసీజీ పరీక్షల సంఖ్య పెరిగినట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ల్యాబ్‌లలోనూ ఈసీజీ పరీక్షలను చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్యాస్ ట్రబుల్ కారణంగా కూడా ఛాతీ వద్ద నొప్పి వస్తుందని, ఇలాంటి సమయంలో భయాందోళనలకు గురై మరింత ఒత్తిడికి లోనవుతున్నారని వైద్యులు అంటున్నారు. సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం గుండె వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయంటే గుండెపోట్ల ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు.

కుటుంబాలు చిన్నాభిన్నం

కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి ఒక్కసారిగా గుండెపోటుతో చనిపోవడంతో ఆ కుటుంబాల పరిస్థితి దిక్కుతోచకుండా అవుతున్నది. 30 నుంచి 50 ఏళ్ల వయసులోనే కాలం చేయడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఇటీవల కాలంలో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలంతా పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్నవారే. ఇంటిపెద్ద కష్టపడితేనే బతుకును సాగించే పరిస్థితి. ఇప్పుడు ఆ ఇంటిపెద్ద లేకపోవడంతో ఆర్థిక సమస్యలతోపాటు మానసికంగా కుంగిపోతున్నారు. చిన్నవయసులోనే మహిళలు వైధవ్యాన్ని అనుభవిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడిచిన ఆ పిల్లలు నాన్నా అనే పిలుపునకు దూరమవుతున్నారు. ఈ కుటుంబాలను కదిలిస్తే కన్నీళ్లే రాలుతున్నాయి.

చిన్నవయసులోనే 'చితి'కిపోయి..

- నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఆకుల శ్రీనివాస్‌గౌడ్(48) జనవరి 11న గుండెపోటుతో మరణించాడు. ఆయన భార్య ఆకుల జ్యోతి సైతం ఈనెల 3వ తేదీన గుండెపోటుతోనే చనిపోవడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నది.
- రాయికోడు మండలం కుసునూరుకు చెందిన వడ్డె లాలప్ప(48) అస్వస్థతకు గురికాగా బీదర్ ఆస్పత్రికి తరలించి ఈసీజీ తీయగా గుండెపోటు అని తేల్చారు. ఆయన్ను హైదరాబాద్ తరలిస్తుండగా చనిపోయాడు.
- రాయికోడు మండలం ఇందూరుకు చెందిన నర్సమ్మ(50)కి ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో జహీరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్తుండగానే ఆమె మృతిచెందింది.
- నర్సాపూర్‌కు చెందిన రామకృష్ణ అనే వాటర్ ప్లాంటు నిర్వహకుడికి రాత్రి 12 గంటలకు గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స కోసం ఏర్పాట్లు చేస్తుండగానే ప్రాణం వదిలాడు. ఇతని వయసు 41 ఏళ్లు.
- కోహీర్ మండలం దిగ్వాల్‌కు చెందిన బక్క రాములు(39) ఆటోడ్రైవర్. ఇతనికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నాడు. జనవరి 19న మధ్యాహ్నం ఇంటివద్ద ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో జహీరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాసేపటికే చనిపోయాడు.
- నారాయణఖేడ్‌కు చెందిన కమ్మరి సుదర్శనచారి(35) ఇటీవల కూలరగాయలు తీసుకొని ఇంటికి వెళ్లిన కాసేపటికే గుండెపోటుతో చనిపోయాడు. ఆయనకు ఎలాంటి సమస్యలు లేవు. నిత్యం సంతోషంగా ఉండేవాడని స్థానికులు తెలిపారు.
- కొమురవెల్లి మండలం మరిముచ్చాల గ్రామానికి చెందిన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు పాశికంటి అశోక్(45) ఈనెల 5న గుండెపోటుతో కుప్పకూలి చనిపోయాడు.
- తొగుట మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి బాల్‌రాజు అనే 30 ఏళ్ల యువకుడు ఇటీవలనే గుండెపోటుకు బలయ్యాడు.
- సిద్దిపేట పట్టణానికి చెందిన పుల్లూరి బాలకిషన్(40) జనవరి 24న గుండెపోటుతో చనిపోయాడు. అప్పటిదాకా యాక్టీవ్‌గా ఉన్న బాలకిషన్ ఒక్కసారిగా మృతిచెందడంతో అంతా దిగ్భ్రాంతి చెందారు.

సిద్దన్నపేటకు గుండెపోట్ల దడ

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి గుండెపోట్ల దడ పట్టుకున్నది. రెండుమూడు నెలల్లోనే ఈ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు గుండెపోటుకు గురికాగా ఇద్దరు చనిపోయారు. ఒకరికి ఓపెన్ హార్ట్ సర్జరీ, మిగతా వారికి స్టంట్లు పడ్డాయి. తొలుత చొప్పరి సిద్ధయ్య వ్యవసాయబావి వద్ద పనిచేసుకుంటూ కుప్పకూలి చనిపోయాడు. కొద్దిరోజులకే అనరాజుల ఎల్లయ్య, సంగు ఆంజనేయులకు గుండెనొప్పి రాగా ఆసుపత్రికి తరలించి నాళాలకు స్టంట్లు వేశారు. గత సంక్రాంతి సమయంలో మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతికి ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఇటీవల జనవరి 26న పరకాల భూపాల్‌రెడ్డికి గుండెపోటు రావడంతో స్టంటు వేసినప్పటికీ చనిపోయాడు. వెనువెంటనే చిలుకల రాజిరెడ్డికి ఛాతినొప్పి రాగా చికిత్స అనంతరం కోలుకున్నాడు. మరో యువకుడు కూడా ఇటీవల ఆసుపత్రిలో చేరడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.



బాలకిషన్(40), సిద్దిపేట





బాలరాజు(30),బండారుపల్లి, అశోక్(45), మరిముచ్చాల





సుదర్శన్(35), నారాయణఖేడ్, రాములు(39), దిగ్వాల్



ఆకులశ్రీనివాస్(48), జ్యోతి(43) దంపతులు, నార్సింగి

ఒత్తిడే ప్రధాన కారణం



పని ఒత్తిడి, ఇతర సమస్యల కారణంగా చాలామంది మానసికంగా కుంగిపోతున్నారు. ఇలాంటి సమస్యలను తట్టుకోవడానికి యోగా, ధ్యానం అవసరం. కనీసం రోజుకు ఒకగంట సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలి. 8గంటలు పని, 8గంటలు నిద్ర, 8గంటలు ఇతర విషయాలకు వెచ్చించే విధంగా దినచర్య తయారు చేసుకోవాలి. నిపుణుల సలహాలు పాటిస్తూ వ్యాయామం, యోగా,, ధ్యానం చేయాలి. ఉత్సాహంగా, ఉల్లాసంగా జీవన విధానం ఉండేలా ప్రయత్నించాలి.

- తోట సతీశ్, యోగా గురువు, వ్యాసమహర్షి సొసైటీ

వ్యాయామం, ఆహారపు అలవాట్లపై దృష్టి



నిత్యం వ్యాయామం చేయాలి. శారీరక బరువును నియంత్రించుకోవాలి. దురలవాట్లకు దూరంగా ఉండాలి. శరీరంలో మార్పులు సంభవించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి. వైద్యుల సూచనలతోనే మందులు వాడాలి. ప్రస్తుత రోజుల్లో వయసుతో సంబంధం లేకుండానే గుండెపోట్లకు గురవుతున్నారు. అందుకే ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి. ఏ విషయంలోనైనా ఒత్తిడికి లోనుకావద్దు.

-సతీశ్ ఖాడ్పె, గుండెవైద్య నిపుణులు (లోహిత్‌సాయి ఆస్పత్రి)

కోల్‌కతా మ్యాచ్ మరుపురానిది

- సత్యసాయి సేవలు విశ్వవ్యాప్తం కావాలి
- మానవత్వమే సాయి తత్వం
- మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్



ఆపరేషన్ అయిన చిన్నారితో వీవీఎస్ లక్ష్మణ్

కొండపాక, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తన క్రికెట్ జీవితంలో కోల్‌కతా మ్యాచ్ మరుపురానిదని మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాకలోని సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ రీసర్చ్ సెంటర్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. చిన్నారులను పలకరించి, ఆపరేషన్లు పూర్తి చేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆసుపత్రి సిబ్బందితో వీవీఎస్ లక్ష్మణ్ కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబం వైద్య వృత్తిలో ఉన్నదని, కానీ తాను కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నానన్నారు. 134 టెస్ట్ మ్యాచులు ఆడి ఎంతో మంది అభిమానాన్ని చూరగొన్నానని అన్నారు. తనకు సచిన్ టెండూల్కర్ రోల్‌మోడల్ అని తెలిపారు. వృత్తి ధర్మాన్ని బాధ్యతగా నిర్వర్తించిన వారే సెలబ్రెటీ అవుతారని పేర్కొన్నారు. సత్యసాయి సేవా సంస్థలు అందిస్తున్న ఉచిత సేవలు విశ్వ వ్యాప్తం కావాలని వీవీఎస్ లక్ష్మణ్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సేవాతత్వాన్ని అలవర్చుకోవాలని సేవలోనే సంతృప్తి ఉంటుందన్నారు. తనతో పాటు తన కుటుంబం సత్యసాయి ఆశీస్సులు పొందిన వాళ్లమేనని గుర్తుచేసుకున్నారు. ఎంతోమంది అభాగ్యులకు సాయి ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. మానవత్వమే సాయితత్వమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాతత్వాన్ని అలవర్చుకోవాలని సేవలోనే సంతృప్తి ఉంటుందన్నారు. చిన్నపిల్లల ఆపరేషన్లు ఎంతో సున్నితమైనవని, సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని, ప్రేమ, సేవ అందిస్తూ పిల్లలను అక్కున చేర్చుకుంటున్నారని ఆయన ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతంలో ఇంత మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేసి ఉచిత సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మనమంతా నిమిత్త మాత్రులమని, ఆ దేవుడే తమతో ఈ పని చేపిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాగిణి, స్వర్ణ, ఎన్‌టీపీసీ ప్రతినిధి పాణిగ్రహి, ఇన్ఫోసిస్ ప్రతినిధి వంశీ కృష్ణ, జగన్నాథశర్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేయిస్తాం

- పేద, మధ్య తరగతి ఆస్తుల పరిరక్షణకు కృషి : హైడ్రా కమిషనర్ రంగనాథ్
- ఐలాపూర్‌లోని వివాదాస్పద రాజగోపాల్‌నగర్ భూముల పరిశీలన
- కేసు హైకోర్టులో విచారణలో ఉండగా ఎలా వస్తారని కమిషనర్‌ను నిలదీసిన అడ్వకేట్



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న రాజగోపాల్‌నగర్ ప్లాట్ల బాధితులు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పేద, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేసేందుకు హైడ్రా, ప్రభుత్వం కట్టుబడి ఉందని, వివాదాస్పద భూములపై సమగ్ర విచారణ చేయించి న్యాయం చేస్తామని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో రాజగోపాల్‌నగర్ భూములను శుక్రవారం ఆయన పరిశీలించారు. నాలుగు దశాబ్దాల క్రితం ఐలాపూర్ భూముల్లో వేసిన లేఅవుట్‌లో ప్లాట్లు కొన్నవారు న్యాయం చేయాలని కోరుతూ హైడ్రా కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలను సమర్పించారు. ఈ క్రమంలో కమిషనర్ శుక్రవారం ఈ భూములను పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్లాట్ల యజమానులు న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. కష్టార్జితంతో కొన్న ఇంటి స్థలం దక్కకుండా పోతోందని, న్యాయం కోసం పోరాడి వృద్ధులమయ్యామని హైడ్రా కమిషనర్‌ను వేడుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ ఐలాపూర్ వివాదాస్పద భూములపై లోతైన దర్యాప్తు జరిపి రెండు నెలల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్లాట్ల యజమానులకు హామీ ఇచ్చారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు.

కమిషనర్‌తో వాగ్వాదం

పలువురు గ్రామస్థులు కొందరు కమిషనర్ వద్దకు రావడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్నది. గ్రామస్థుల తరఫున కోర్టుల్లో వాదిస్తున్న ఐలాపూర్‌కే చెందిన న్యాయవాది ఎంఏ ముఖీం హైడ్రా కమిషనర్‌కు పరిస్థితి వివరించే క్రమంలో వాగ్వాదం చోటు చేసుకున్నది. వివాదం కోర్టు పరిధిలోకి ఉండగా ఎలా గ్రామంలోకి వస్తారని కమిషనర్‌ను అడ్వకేట్ ప్రశ్నించారు. మీకు తెలుగు చదవడం వచ్చా అని అడ్వకేట్ అనడంతో కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం, గౌరవం ఉందని సమస్యను తప్పుదారి పట్టించొద్దని మందలించారు. న్యాయసూత్రాలు తమకూ తెలుసని, అతిగా స్పందించకూడదని హెచ్చరించారు. గ్రామస్థులను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చక్రపురి కాలనీని స్థలాలను ఆయన పరిశీలించారు. 18 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఇటీవల చక్రపురి కాలనీ వాసులు ప్రజావాణిలో కలెక్టర్‌కు, హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదులు చేయగా రంగనాథ్ స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అనంతరం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరమణ కాలనీని పరిశీలించారు.

చట్టాన్ని ధిక్కరించి పర్యటించారు : న్యాయవాది

ఐలాపూర్ గ్రామస్థుల భూముల కోసం దశాబ్దాలుగా కోర్టుల్లో న్యాయ పోరాటం చేస్తుండగా మరోవైపు హైడ్రా పేరుతో అక్రమంగా గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని న్యాయవాది ఎంఏ ముఖీం విమర్శించారు. హైకోర్టులో కేసు నడుస్తుండగా హైడ్రా కమిషనర్ చట్టాన్ని ధిక్కరించి గ్రామంలోకి ప్రవేశించారన్నారు. నెలరోజులుగా హైడ్రా సిబ్బంది గ్రామం చుట్టూ తిరుగుతున్నారని, గ్రామస్థులు వినతిపత్రాలను ఇచ్చేందుకు వస్తే కమిషనర్ వారి గోడును వినడం లేదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఉత్సాహంగా ప్రమాణ



గీతంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పటాన్‌చెరు రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రమాణ-2025 ఉత్సాహంగా కొనసాగింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు రుద్రారంలోని 'గీతం'లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక ఉత్సవం శుక్రవారం ప్రారంభమైంది. వేడుక ప్రారంభోత్సవంలో ఎస్‌వైఎన్ వైసీఎస్ గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ఆత్మీయఅతిథిగా విచ్చేసి ఉపన్యసించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీఆర్ శాస్త్రి, అధ్యాపకులు, విద్యార్థులు వేడుకలో పాల్గొన్నారు.

పాఠశాలలకు పరిశీలన బృందాలు

- టెన్త్ ఎఫ్ఏ మార్కుల రికార్డుల పరిశీలన
- 20 వరకు పూర్తి చేయాలని ఆదేశం

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల రికార్డుల పరిశీలనకు విద్యాశాఖ మానిటరింగ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అన్ని పాఠశాలలను సందర్శించి రికార్డుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించింది. పదో తరగతి విద్యార్థులకు సంబంధించి ఎఫ్ఏ-1(ఫార్మెటివ్ అసెస్‌మెంట్) నుంచి ఎఫ్ఏ-4 వరకు ప్రతీ సబ్జెక్టుకు విద్యార్థులకు కేటాయించే 20 మార్కుల రికార్డులను బృందం సభ్యులు పరిశీలించనున్నారు. 20 మార్కుల్లో స్లిప్ టెస్టుకు 5 మార్కులు, ప్రాజెక్టు వర్కుకు 5 మార్కులు, నోట్ బుక్స్ రైటింగ్‌కు 5 మార్కులు, పుస్తక సమీక్షకు 5 మార్కులు కేటాయిస్తారు. అయితే విద్యార్థులు సరిగ్గా రాసినా, రాకపోయినా, ఉపాధ్యాయులు ఎక్కువగా లేదా తక్కువ మార్కులు కేటాయించినా వాటిని పరిశీలన బృందాలు సరిచేస్తారు. వార్షిక పరీక్షలో ఒక్కో సబ్జెక్టుకు 80 మార్కుల రాత పరీక్ష నిర్వహించగా వచ్చిన మార్కులను ఈ 20 మార్కుల కోసం బృందాలు పరిశీలన చేసిన తర్వాత వెబ్‌సైట్‌లో నమోదు చేసిన మార్కులు కలుపుతారు.

సంగారెడ్డి జిల్లాలో 467 పాఠశాలలు

సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పదో తరగతి పాఠశాలలు 467 ఉన్నాయి. ఎఫ్ఏ మార్కుల రికార్డుల పరిశీలనకు విద్యాశాఖ సుమారు 70 బృందాలు ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడితో పాటు ఒక లాంగ్వేజ్ టీచర్, నాన్ లాంగ్వేజ్ టీచర్ ఉంటారు. ఒక్కో బృందానికి మూడు నుంచి ఏడు పాఠశాలల పరిశీలన బాధ్యతలు అప్పగించారు. బృందం సభ్యులు పరిశీలించిన పాఠశాల మార్కుల జాబితాను 21 వ తేదీ నుంచి సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. అనంతరం మార్కుల జాబితాను సంబంధిత మండల విద్యాధికారుల కార్యాలయాల్లో అందజేయాలి.

ఈ చిన్నారులకు ఇక దిక్కెవరు?

- గతంలో తండ్రి, ప్రస్తుతం తల్లి మరణంతో అనాథలైన ఇద్దరు పిల్లలు
- విరాళాలతో తల్లికి అంత్యక్రియలు
- సంగారెడ్డి జిల్లా కేరూర్‌లో విషాదం



భూదెమ్మ మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళుతున్న దృశ్యం

సంగారెడ్డి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఈ చిన్నారులకు ఊహ తెలియకముందే తండ్రి దూరమయ్యాడు. దీంతో అన్నీ తానై కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు పిల్లలను పోషిస్తున్న మాతృమూర్తి అంతలోనే మృతిచెందడంతో చిన్నారులు అనాథలైన ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలంలోని కేరూర్‌లో చోటుచేసుకున్నది. గ్రామస్థుల కథనం ప్రకారం.. నిరుపేద కుటుంబానికి చెందిన బురగల భూదెమ్మ భర్త కొన్నాళ్ల క్రితం మృతిచెందాడు. దీంతో వారి ఇద్దరు కుమార్తెలు భాగ్య, భార్గవితో ప్లాస్టిక్ కవర్ కప్పిన ఓ పూరి పాకలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ భూదెమ్మ చిన్నారులను పోషిస్తున్నది. పిల్లలను గ్రామంలోని సర్కారు బడిలో చదివిస్తున్నది. కొన్ని రోజులుగా భూదెమ్మ అనారోగ్యానికి గురికాగా, శుక్రవారం పరిస్థితి విషమించి మృతిచెందింది. దీంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. స్థానికులు, యువజన సంఘం నాయకులు కలసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో భూదెమ్మ మృతదేహాన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహింపచేశారు. అతిచిన్న వయసులోనే తల్లి అంత్యక్రియలు నిర్వహించేయడం ప్రతి ఒక్కరిని కలచివేసింది. తల్లిదండ్రులు లేక అనాథలుగా మారిన ఈ ఇద్దరి చిన్నారులను ఇకపై ఎవరు పోషిస్తారని గ్రామస్థులు విచారం వ్యక్తంచేశారు.



అనాథలైన భాగ్య, భార్గవి

సమయపాలన పాటించరా..?



వట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న అధికారుల కుర్చీలు

సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిషత్ అధికారులు సమయపాలన పాటించడం లేదు. శుక్రవారం ఉదయం 10.47 గంటలైనా ఎంపీడీవోతో సహ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, ఇతర అధికారులెవరూ రాలేదు. పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పడిగాపులు కాశారు. ఉన్నతాధికారులు సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- - మెదక్, (ఆంధ్రజ్యోతి)

అబ్బా.. ఎన్ని టైర్ల వాహనమో...!



జహీరాబాద్ మీదుగా మధ్యప్రదేశ్‌కు తరలివెళ్తున్న 150 టైర్ల వాహనం

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని 65వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం 150 టైర్లతో కూడిన భారీ వాహనం వెళ్లింది. రుద్రారం సమీపంలోని తోషిబా కర్మాగారం నుంచి అతిపెద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లింది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు, ప్రజలు వాహనాన్ని ఆసక్తిగా తిలకించారు. మధ్యప్రదేశ్‌కు వెళ్లేందుకు మూడురోజులు పడుతుందని డ్రైవర్ తెలిపాడు.

- మెదక్, (ఆంధ్రజ్యోతి)

నాసిక్‌కు డబుల్ డెక్కర్ గూడ్స్ రైలు



జహీరాబాద్ పట్టణంలో రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న డబుల్ డెక్కర్ గూడ్స్ రైలు

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూర్ నుంచి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని ఔరంగబాద్‌కు శుక్రవారం డబుల్ డెక్కర్ గూడ్స్ రైలు వెళ్లింది. గూడ్స్‌లో 25 బోగీలు ఉండగా.. ఒక్కో బోగీకి 8 కార్ల చొప్పున ఏకకాలంలో 250 కార్లను తీసుకెళ్తుంది. జహీరాబాద్ మీదుగా వెళ్లడంతో అందరూ ఆసక్తిగా తిలకించారు.

- మెదక్, (ఆంధ్రజ్యోతి)

'ఖేడ్'లో అడ్మిషన్ డ్రైవ్

నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వర్ అధ్యాపకులతో కలిసి డ్రైవ్‌లో భాగంగా సందర్శించారు.

తెలంగాణ ఉద్యమకారుడు మృతి

గుమ్మడిదల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, మాజీ ఉపసర్పంచ్ ఉప్పనూతల గౌరీశంకర్‌గౌడ్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. గౌరీశంకర్‌గౌడ్ మృతి తీరని లోటని గ్రామస్థులు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులు అన్నారు.

మురుగు కాలువ నిర్మాణానికి చేయూత

కోహీర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కోహీర్ మండలం చింతలఘట్టు గ్రామంలో మురుగు కాలువ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, నాయకుడు కే.ప్రసాద్‌రెడ్డి తన సొంత నిధులు రూ.4 లక్షలతో 200 మీటర్ల మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Sri. Yaparla Yellesh, S/o. Yaparla Sailu, approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e., All that the house bearing No.2-22, having its Assessment No.320614200122, admeasuring 598.64 Sq.yards or equivalent to 500.52 Sq.mtrs, including its built up area of 1822.21 Sft (A.C.C.), in Grama khantam, Situated at Ramour Village, Chegunta Mandal, Medak District, under Ramour Grampan chayath and Bounded as follows:- NORTH: G.P. Road, SOUTH : Open Place of Yaparla Sattaiah, EAST: Owners Open Place, WEST: G.P. Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, Advocate
H.No.2-19-79/A/1D/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad.
Cell: 9948104019

PUBLIC NOTICE

The General Public is hereby inform that SHIVRAMPUR SHAREEP S/O MOULANA SAB, Aged about 34 Years R/o.H NO. H-No:- 5-39 NOOR MAZITH MARPALLY KALAN, MARPALLY MANDAL VIKARABAD District, Telangana State501202. My Client M/s SHRIRAM FINANCE LTD SANGAREDDY Branch. Sanga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Place and admeasuring 121 SQ Yds in Sy. No. 478/A2/1/2 situated at Marpally village and grampanchayath Marpally Mandal Vikarabad District, and bounded by: North: Open Place of Shaik Aleem, South: Open Place Of Vendor East: Open Place Of Naresh West: 25" Wide Road
Institution if having objections, Claims interest disputed for the .above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and there after no claims objectionsdisputes will be entertained.

Sd/- ARAVIND KULKARANI, Advocate,
Off: 4-7-73/B/1,Ashoka Residency, SANGAREDDY, SANGAREDDY Dist.
PH: 8639166516

PUBLIC NOTICE

The General Public is hereby informing that Sri. B. Subhas S/o Ramulu R/o Tekmal Village And Mandal, Medak Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Jogipet Branch. Sanga Reddy Dist. With a Requesting to advance of Loan by mortgaging her property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the Part and Parcel of an Open Plot No: 15/A (Part), in Sy. Nos: 1933/Part. DTLP No:3/2022/DTCPO/MDK Admeasuring 60 Sq. Yards, Situated at Tekmal Village And Mandal, Medak Dist. And Bounded By; North: Remaining area Open Plot No: 15/A (Part). South: Open Plot No: 15/B. East: 33 feet Road. West: area Open Plot No: 14. My client if any person. / Institution if having objections, claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and there after no claims objections disputes will be entertained.

Sd/- Arvind Kulkarni Advocate,
D.No: 4-8-63/4, Manjeera Nagar Colony, Old Registration Office Road Sangareddy, Sangareddy. Dist-
PH: 8498832643; 8639166516.

PUBLIC NOTICE

The General Public is hereby informing that Smt. Paltya Manjula W/o Paltya Anilkumar R/o Medikunda Village, Watpally Mandal, Sangareddy Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Jogipet Branch. Sanga Reddy Dist. With a Requesting to advance of Loan by mortgaging her property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the Open Plot No: 01, in Sy. Nos: 27/AA2/2/1. Admeasuring 120 Sq. Yards. Situated at Gorrekal Village, Watpally Mandal, Sangareddy Dist. And Bounded By; North: Open Place of Plot No: 02. South: Agriculture Land of Narayana Reddy. East: Agriculture Land of Narayana Reddy. West: 12 feet Road. My client if any person. / Institution if having objections, claims interest disputed for the above, intended transaction he/she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and there after no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
D.No: 4-8-63/4, Manjeera Nagar Colony, Old Registration Office Road Sangareddy, Sangareddy. Dist-PH: 8498832643; 8639166516.

డయాలసిస్ కేంద్రానికి మోక్షమెప్పుడో..?

- నాలుగు నెలలుగా మంత్రి కోసం నిరీక్షణ
- అవస్థలు పడుతున్న రోగులు
- త్వరగా ప్రారంభించాలని వేడుకోలు

తూప్రాన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటును ఐదునెలలుగా వాయిదా వేస్తున్నారు. దీంతో రోగుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ కేంద్రంలో రూ.11 కోట్లతో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయగా, 2018 జనవరి 17న అప్పటి సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య కేంద్రంలో రోగుల సంఖ్యను బట్టి రక్తశుద్ధికి డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2023లో ప్రతిపాదనలు చేయగా.. మంజూరీకి మోక్షం లభించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల మేరకు 5 పడకల డయాలసిస్ కేంద్రం మంజూరు చేస్తూ ఆదేశాలు జారీఅయ్యాయి. ఇందుకు ప్రభుత్వం నుంచి రూ.80 లక్షలు మంజూరయ్యాయి. కాగా టీజీఎంఐఎస్‌డీసీ సంస్థ 2024 సెప్టెంబరులో తూప్రాన్, నర్సాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్‌కు అవసరమైన యంత్రాలను సమకూర్చింది. అయితే నవంబరు 4న నర్సాపూర్ డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. అదేరోజు తూప్రాన్‌లో కూడా ప్రారంభిస్తారని ఆశించినా ప్రారంభించలేదు. గతనెల 19న ప్రారంభించేందుకు మంత్రి అనుమతి తీసుకున్నారు. వాయిదా పడడంతో 22న లేదా 28న మళ్లీ ప్రారంభించేందుకు ఆహ్వానించారు. కానీ మంత్రి రాకపోవడంతో డయాలసిస్ కేంద్రం ప్రారంభం కాలేదు.



తూప్రాన్‌లో డయాలసిస్ రోగుల కోసం సిద్ధం చేసిన పడకలు

ఇతర ఆస్పత్రులకు రోగులు..

తూప్రాన్ ప్రాంతంలో డయాలసిస్ రోగులు 30 మందికిపైగా ఉన్నారు. వీరిని సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఏరియా ఆస్పత్రికి కేటాయించారు. గజ్వేల్ ఆస్పత్రిలో 8 పడకలే ఉండటంతో రోగుల సంఖ్య పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో గజ్వేల్‌లో రోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కొద్ది రోజులుగా తూప్రాన్ ప్రాంత రోగులకు రక్తశుద్ధి చేసేందుకు ఇష్టపడకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మంత్రి అనుమతి తీసుకుని డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని రోగులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నా

ఐదేళ్లుగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాను. గజ్వేల్‌కు వెళ్లి రక్తశుద్ధి చేయించుకుంటున్నాను. తూప్రాన్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియడంతో ఆనందం కలిగింది. తూప్రాన్‌లో అంతా సిద్ధంగా ఉన్నా డయాలసిస్ చేయడం లేదు. గజ్వేల్ వెళ్లాలంటే ఐదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో రాత్రి వెళ్లి చేయించుకుంటున్నాను. తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రం ప్రారంభించి ఇబ్బందులు లేకుండా చేయాలి.

- జిన్న నాగరాణి, మల్కాపూర్

పెద్దమ్మతల్లి ఆలయ జాతరలో ఎమ్మెల్యే

మెదక్ కల్చరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మెదక్ మండలం పరిధిలోని గుట్టకిందపల్లి గ్రామంలో నుంచి పెద్దమ్మతల్లి ఆలయం జాతర జరుగుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొన్నారు. పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌చౌదరి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

యువఖేల్ క్రీడలు విజయవంతం చేయాలి

- జిల్లా యువజన క్రీడల అధికారి ఖాసీంబేగ్

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాస్థాయి యువఖేల్ క్రీడలు విజయవంతం చేయాలని జిల్లా యువజన క్రీడల అధికారి ఖాసీం బేగ్ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర-మైభారత్ సంగారెడ్డి, జిల్లా క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11వ తేదీల్లో సంగారెడ్డిలో జరిగే యువఖేల్ క్రీడలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

తహసీల్దార్ అశోక్‌కు ప్రశంసలు

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తహసీల్దార్ హోదాలో సంగారెడ్డి కలెక్టరేట్‌లో పనిచేస్తున్న బీ.అశోక్‌ను ప్రశంసల వెల్లువలు ముంచెత్తాయి. 'అవే' స్వచ్ఛంద సంస్థ 15వ జాతీయ సమ్మేళనాన్ని 'నిజాయితీ పరులను గౌరవిద్దాం' పేరిట గురువారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించింది. తన సర్వీసు కాలంలో నిజాయితీగా వ్యవహరించిన తహసీల్దార్ బీ.అశోక్‌ను సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక మండల వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, పాండిచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, సినీగేయ రచయిత కాసర్ల శ్యామ్ పాల్గొన్నారు.

'సెయింట్ ఆంథోనీస్'కు రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ



ట్రోఫీ కైవసం చేసుకున్న విద్యార్థులతో సంగారెడ్డి విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాల యాజమాన్యం

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ఇటీవల జరిగిన ఫస్ట్ సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్ షిప్-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో సంగారెడ్డి విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. అండర్-14 బాల, బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుతో తలపడి ప్రథమస్థానంలో గెలుపొంది ట్రోఫీని సొంతం చేసుకున్నారు. వీరు న్యూఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు అర్హత సాధించారు. గెలుపొందిన ట్రోఫీ జట్టును పాఠశాల చైర్మన్ ఈ.ఆంథోనీరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమీల, క్రికెట్ కోచ్ కరుణాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

వసతి గృహాల్లో సదుపాయాలపై ఆరా

కొండాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన కొండాపూర్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఇన్‌చార్జి మండల స్పెషల్ ఆఫీసర్, ఏడీఏ శ్రీదేవి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాబోధన, భోజన సదుపాయాలపై ఆరాతీశారు. పదో తరగతి విద్యార్థులు మంచి ర్యాంకు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆమె వెంట ఏవో గణేష్, తదితరులు ఉన్నారు.


పోలింగ్ బూత్‌ను పరిశీలించిన అధికారులు

రేగోడు/అల్లాదుర్గం/నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన రేగోడు ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌ను శుక్రవారం మండల అధికారులు పరిశీలించారు. పోలింగ్ బూత్‌లో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో తహసీల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారావమ్మ, ఎస్‌ఐ పోచయ్య, హెచ్‌ఎం సుశీల ఉన్నారు. అల్లాదుర్గం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు.

వ్యర్థాలతో చెరువు కలుషితం

రామచంద్రాపురం టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెల్లాపూర్ పురపాలక పరిధి ముత్తంగి గ్రామంలో వ్యర్థాలు నేరుగా చెరువులో పారబోస్తున్నారు. దీంతో చెరువు డంపింగ్‌యార్డును తలపిస్తోంది. చుట్టుపక్కల కాలనీవాసులు సైతం ప్లాస్టిక్ కవర్లను అటుగా విసిరేస్తున్నారు. అధికారులు స్పందించి శుభ్రంచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరిలో కాంప్లెక్స్ ఎరువులు వాడొద్దు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ నూతన్‌కుమార్

నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : వరిలో కాంప్లెక్స్ ఎరువులను వాడొద్దని స్థానిక ఏడీఏ నూతన్‌కుమార్ సూచించారు. నారాయణఖేడ్ పరిధి నిజాంపేట శివారులోని వరిపొలాలను ఏఈవో వంశీతో కలిసి పరిశీలించారు. వరి ఎదుగుదలకు దుక్కిలో డీఏపీ కానీ, సింగిల్ సూపర్ ఫాస్పేట్ మందును కానీ వాడాలన్నారు.

భార్యపై కత్తితో దాడి, భర్త అరెస్ట్

రేగోడు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో గొడవపడి భార్యను, అడ్డొచ్చిన బామ్మర్దిని కత్తితో దాడిచేసి పరారైన వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. రేగోడుకు చెందిన ద్యారంగుల వెంకయ్య 3న రాత్రి ఇంట్లో గొడవపడి భార్య నాగమణిని, అడ్డొచ్చిన బామ్మర్ది గురువయ్యను పొడిచి పరారయ్యాడు. క్షతగాత్రులను స్థానికులు సంగారెడ్డి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసులు వెంకయ్యను శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

డ్వాక్రా సీఏ ఆత్మహత్యాయత్నం, పరిస్థితి విషమం

రామాయంపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఓ ప్రైవేట్ ఫైనాన్స్‌లో కుదువపెట్టిన ఆభరణాలు వేలం వేస్తామన్న ప్రకటనతో డ్వాక్రా సీఏ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామాయంపేట మండల పరిధి కాట్రియాలకు చెందిన కమ్మరి శ్యామల డ్వాక్రా కమ్యూనిటీ యాక్టివిస్ట్‌గా పనిచేస్తున్నది. శుక్రవారం విధులకు వచ్చి ఇంటికెళ్లగా.. నగల వేలం సమాచారం వచ్చింది. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే పురుగుల మందు తాగిపడిపోయింది. చుట్టుపక్కలవారు గమనించి భర్త బాలచంద్రంకు సమాచారమందించారు. ఆమెను వెంటనే వైద్యం కోసం రామాయంపేటకు, మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లను గేటెడ్ కమ్యూనిటీలుగా తీర్చిదిద్దుతాం

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు సహకరిస్తే డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాలను గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దుతామని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొల్లూరులో నిర్మించిన 15,660 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయాలను ఆమె పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అందరి పక్షాన వివరించాలని దయాకర్, అక్తర్ అలీ, శ్యామ్, ఆంజనేయులు, వనితకు అవకాశం ఇచ్చారు. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు ఇళ్లలోకి చేరడం, కిందికి వెళ్లిన డ్రైనేజీ వ్యతిరేక దిశలో ప్రవహించి తిరిగి ఇళ్లలోకి చేరడంతో తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఆస్పత్రి లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. లిఫ్టు తాళాలు ఇవ్వకపోవడంతో అందులో ఇరుక్కున్న మహిళలు, చిన్నారులు బయటకు రాలేకపోతున్నారు. ఇక్కడ ఉన్న ప్రజలు చార్మినార్, చాంద్రాయణగుట్ట, సికింద్రాబాద్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడి పిల్లలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నారని, ఉర్దూ మీడియం టీచర్ లేక వారి భవిష్యత్ అంధకారంగా మారిందని మాజీ ఉపసర్పంచ్, మాజీ కౌన్సిలర్ భర్త రాజుగౌడ్ తెలిపారు. ముఖ్యంగా కొల్లూరులోని ఫేజ్-1,2,3 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో సుమారు లక్షమంది జనాభా ఉన్నారని, ఇప్పటివరకు 144 మంది మృత్యువాతపడ్డారని చెప్పారు. వారి అంత్యక్రియలకు స్థలం లేక ఇబ్బందులు పడ్డామని, శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని రాజుగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి హెచ్‌ఎండబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, ఆరోగ్య, మున్సిపల్‌శాఖ అధికారులు గైర్హాజరు కావడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ భూములు కబ్జాచేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేసినా మున్సిపల్, తహసీల్దార్ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

బాలాజీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

- సంక్లిష్టమైన శ్వాసకోశకు సర్జరీ విజయవంతం



సర్జరీ తర్వాత రోగితో బాలాజీ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి శివారులోని బాలాజీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం దాదాయపల్లి గ్రామానికి చెందిన సీహెచ్. వెంకటేశం కొన్నిరోజులుగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలాజీ హాస్పిటల్‌లో గతనెల 27న అడ్మిషన్ పొందగా పరీక్షించిన డాక్టర్లు ఊపిరితిత్తుల్లో తీవ్రమైన ఇన్‌ఫెక్షన్, చీము నిండి ఉన్నట్టు గుర్తించి, ఎంపైయిమ థొరాసిస్‌గా నిర్ధారించి ఆపరేషన్ చేసుకోవాలని సూచించారు. హైరిస్క్ ఆపరేషన్‌గా గుర్తించి.. గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డా.పవన్ కుమార్, అనస్తేషియా వైద్యులు డా.శంకర్‌నారాయణ బృందం ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రోగి కోలుకొని శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.కె.శ్రీధర్ ప్రతిక ప్రకటన ద్వారా వివరాలు వెలువరించారు.

విద్యుదాఘాతంతో రెండిళ్లు దగ్ధం

రాయికోడ్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో రెండిళ్లు దగ్ధమయ్యాయి. రాయికోడ్ మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన మహబూబ్ ఇంట్లో ఉదయం 5 గంటలకు షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు సోఫాలకు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఇంటిలోని వస్తువులు, వంట సామగ్రి, బీరువాలోని రూ.1.20 లక్షలు, ఐదు తులాల బంగారం కాలిపోయాయి. అలాగే పక్కనే ఉన్న ప్యారాబి ఇంటికి మంటలు వ్యాపించడంతో రూ.50 వేల నగదు, వంట సామగ్రి, నిత్యావసర సరుకులు కాలిబూడిదయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నారాయణ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు అంజిముదిరాజ్, నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా: కొమురయ్య

మెదక్/వెల్దుర్తి/మెదక్ అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. గురువారం చేగుంట మండలంలోని పాఠశాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, దుబ్బాక అసెంబ్లీ కోకన్వీనర్ గోవింద్ పాల్గొన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మురళీధర్‌గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశంగౌడ్, అసెంబ్లీ ఇంచార్జి పంజా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్‌రావ్‌ను గెలిపించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆయన మాట్లాడారు.

ఘనంగా మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలు

గుమ్మడిదల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : గుమ్మడిదల మండలం రాంరెడ్డి బాయి గ్రామంలో నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరై పూజలు చేశారు. అనంతరం గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయంలో యంత్ర ప్రతిష్ఠను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

రేణుకా ఎల్లమ్మతల్లి జాతర

రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణుకా ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మతల్లి జాతర చేపట్టారు. శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బీ.మల్లేశంగౌడ్ పూజలు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

- ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- పలు మండలాల్లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

పెద్దశంకరంపేట/కల్హేర్/నర్సాపూర్/మెదక్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని జూక్కల్ గ్రామానికి చెందిన మల్లేశంకు రూ.21,500 వేలు, మూసాపేట గ్రామానికి చెందిన సార అశోక్‌కు రూ.12 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, తదితరులు పాల్గొన్నారు. కల్హేర్ మండల పరిధిలోని ఖానాపూర్(కె) గ్రామంలోని ఆయన స్వగృహంలో పోమ్యానాయక్‌తండాకు చెందిన మీరాబాయికి రూ.14,500, మార్డి గ్రామానికి చెందిన మాదేకుల సానియాకు రూ.15 వేలు, ఫత్తేపూర్‌కు చెందిన భార్గవికి రూ.10 వేల చెక్కులను భూపాల్‌రెడ్డి అందజేశారు. నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన బీ.శ్రీశైలజకు మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి తన కార్యాలయంలో అందజేశారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన కుటుంబాలకు రూ.6.50 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ అందజేశారు.

ఓట్ల కోసమే బీఆర్‌ఎస్ అసత్య ప్రచారాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

గుమ్మడిదల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న మహానగరం చెత్త డంపింగ్ యార్డుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు వచ్చాయని బీఆర్‌ఎస్ గుమ్మడిదల నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఖండించారు. కేవలం ఓట్ల కోసమే ప్రజలను తప్పుదారి పట్టిస్తూ.. డంపింగ్‌యార్డు సాకుతో ఉత్తుత్తి ధర్నాలు చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, మాజీ మండలాధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, మాజీ సర్పంచ్ తులసీ దాసు, కాంగ్రెస్ జిన్నారం మండలాధ్యక్షుడు వడ్డే కృష్ణ అన్నారు. శుక్రవారం వారు గుమ్మడిదలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లవల్లి పరిధిలోని ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డ్ రావడానికి కాంగ్రెస్ పాపమేనని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించడాన్ని ఖండిస్తున్నామన్నారు. 2015లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఇక్కడ ఉన్న 151 ఎకరాల భూమి హైదరాబాద్ మున్సిపాలిటీకి అధికారికంగా అప్పగించిన సంగతిని గుర్తుచేశారు. పార్టీలు పక్కనపెట్టి డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని ఆపేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధనగౌడ్, మద్ది ప్రతాపరెడ్డి, కొత్తపల్లి నరేందర్‌రెడ్డి, విప్ప రామ్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, పెంటారెడ్డి, సుధాకర్, మేకల యాదగిరి పాల్గొన్నారు.